RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 133 మంగళవారం, మార్చి 11 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



### ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు
### నేడు నామినేషన్ల పరిశీలన..
## 13న ఉపసంహరణ

**హైదరాబాద్/అమరావతి,మార్చి10:** రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగ నునాన్నయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అంద జేశారు. దీంతో నామినేషన్ల పక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు
## మీడియా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం



**హైదరాబాద్,మార్చి10:** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముం దుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు.

## ఓటర్ల జాబితాల్లో
### అవతకవకలపై చర్చకు పట్టు

–లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి10:** ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందో ళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందో ళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తు తున్నా యని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో
# తీర్పు వాయిదా




**హైదరాబాద్,మార్చి10:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచా రణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విష యం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజా గుట్టలో నమోదైన రెండో ఎఫ్‌ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు.

# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు
## వెల్లడించిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

### గవర్నర్ ప్రసంగం రోజు..బడ్జెట్ రోజు వస్తారు

**హైదరాబాద్,మార్చి10:** ఈ అసె ంబ్లీ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసం గిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజర వుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడి యాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎల్లుండి జరగబోయే



అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజర

వుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్‌ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీనిపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని తెలిపారు.

### పాసు పుస్తకాలతో పాత లే ఔట్ల కబ్జా
## ప్రజావాణికి ఫిర్యాదులు



**హైదరాబాద్ :** హైదరాబాద్ తండ్రులు అమ్మారు.. తనయులు వచ్చి పాసు పుస్తకాలు తమ పేరిట సృష్టించుకుని పాత లే ఔట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేసేస్తున్నారని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులం దాయి. సోమ వారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందాయి. ఇందులో పాతలేఔట్ల ఆక్రమణలే ఎక్కువగా ఉన్నాయి. ఇందులో రహ దారులు, పార్కులు కూడా ఉన్నాయని.. వీటిని కాపాడాలని పలువురు ఫిర్యాదు లంద జేశారు. లే ఔట్లలో రహదారులను కబ్జాచేయడం, పార్కు లు కలిపేయడం వంటివి జరుగుతున్నాయని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది
: విజయశాంతి

**హైదరాబాద్,మార్చి10:** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుం దని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచ ఁన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు
# తొలిరోజు గవర్నర్ ప్రసంగం

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,మార్చి10:** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో



సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్
## బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్

- నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు
- సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు



**హైదరాబాద్,మార్చి10:** ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రము ఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కను న్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టు కుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్‌ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజర య్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వ హించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తు తమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది.

### పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన
## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్,మార్చి10:** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు.

# ఆకట్టుకున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ ఖమ్మం సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన శాల నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే ఆవకాశం వుందనన్నారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకొని ఈరోజు పెన్షనర్స్ బిల్డింగ్ నందు వివిధ రంగాలలో చేస్తున్న సేవను గుర్తించి 11 మంది మహిళలకు ఘనంగా సన్మానం చేయడం జరిగిందిఈ సందర్భంగా అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ స్త్రీకి సమున్నత స్థానం దక్కిందని నేడు ప్రపంచంలో అభివృద్ధిలో స్త్రీలు ముందంజలో ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొంతం సీతారాం రెడ్డి క్లబ్ కార్యదర్శి ఎస్ కే యూసుఫ్ ఎం జె ఎఫ్ లయన్ కట్ట శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు నీల శ్రీనివాస్ బోనగిరి అంజయ్య వల్లూరి శ్రీనివాసరావు చిత్రం విశ్వనాథ్ మూలగుల వెంకటరెడ్డి బసవ కోటేశ్వరరావు చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు తక్కెళ్ళ నాగార్జున ఆర్ దీప్లా నాయక్ సన్మాన గ్రహీతలు ఎం సువర్ణ నరసాకుమారి సుంకర ప్రదీప్తి కట్టా మాధవి నజీమా బేగం వీరవల్లి శ్రీలత గారిని అరుణ సిహెచ్ ఉదయశ్రీ నిమ్మగడ్డ పూర్ణ కందిబండ వాసంతి బి విజయ మొదలగు వారు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:**అడ్డగూడ మండలం గట్టుసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు పిల్లలే ఉపాధ్యాయులై పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇలా స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం తమకెంతో ఆనందాన్నిచ్చిందని పిల్లలు ఆనందంతో ఈ రోజున గడిపారు పిల్లల తల్లిదండ్రులు తమ యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల పిల్లలలో మానసిక ధైర్యాన్ని గురువుల పట్ల అమితమైన గౌరవాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని పాఠశాలలోని ఉపాధ్యాయురాలు ప్రియాంక సంధ్యా గార్లు పిల్లలకు వివరించారు.

# అణగారిన వర్గాల అక్షర జ్యోతి........ సావిత్రిబాయి పూలే

**ఘన నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి..**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):** అణగారిన వర్గాల విద్య కై జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ.... ఆడపిల్లల చదువులకై నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి అని, అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత మూర్తి అని, భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చిలకరాజు శ్రీను, హుజూర్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కొమర్రాజు వెంకట్, పరికే భరత్ బెజవాడ ధనమూర్తి రాజు వెంకట్ గూడా వివేక్ మొగరాల సుందరయ్య మొగరాల ఉదయ్ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

**ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని కలిసిన బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా & ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్**



**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:**ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కమిటీ సభ్యులు అందరు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్ మాట్లాడతూ గ్రాడ్యుయేట్ల తరుపున నిరుద్యోగ భృతి ,జాబ్ క్యాలెండరు రిలీజ్ మరియు గ్రాడ్యుయేట్ కి సంబంధించిన సమస్యల గురించి గౌరవనీయులు ఎమ్మెల్సీ అంజి రెడ్డి తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతామని వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి మరియు బిజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా & ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్, మెదక్ పార్లమెంట్ సోషల్ మీడియా కో- కన్వీనర్ వెంకట్ గౌడ్, బిజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో- కన్వీనర్ దేవేందర్ చందపురం, బిజేపీ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పాండురంగరెడ్డి,బిజేపీ పార్టీ నారాయణఖేడ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శరణప్పా, కో కన్వీనర్ మహాదేవ్, బిజేపీ పార్టీ వట్టిపల్లి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, బిజేపీ పార్టీ మానూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్, బిజేపీ కార్యకర్తలు మహేష్ గౌడ్, రాజాగౌడ్ పాల్గొనన్నారు..

# స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా







**మనప్రజాప్రతి నిధి//నాగూర్ కే:**ప్రాథమిక పాఠశాల నాగూర్ కే లో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి మిత్రులకు విద్యా బోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ తమ యొక్క అనుభవాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం ఏ విధంగా తపన పడతారో ఈరోజు తాము అర్థం చేసుకున్నామని భవిష్యత్తులో తాము కూడా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటామని చెప్పారు. హెచ్ఎం గా గణేష్ , ఉపాధ్యాయులుగా మనోహర్,అనిల్, దర్శన్, గణేష్, సంజన, సోను బాయ్,అశ్విని, నందిని, కరుణ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మహానంద మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు ప్రాథమిక స్థాయి నుండి ఏర్పడతాయని ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఉపాధ్యాయులు ప్రశాంత్, కిషోర్, విజయ్, ప్రభాకర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

# ఎస్ టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే మంజూరు చేయాలి

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :** ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడంతో పాటు, కొత్త రుణాల కోసం షెడ్యూలు విడుదల చేయాలని ఎన్ బి ఎం ఐ జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కీసర ఎన్‌బిఎంఐ కార్యాలయంలో సోమవారం పలువురు ప్రముఖులను కలుసుకొని సంఘం బలోపేతం పై చర్చించారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఎన్ బి ఎం ఐ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్, జాతీయ కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా ఇన్ ఛార్జ్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ బంజారా మిషన్ ను బలోపేతం చేయడంతో పాటు,సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఐక్యతగా ఉంది కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల తరహా 12 శాతం రిజర్వేషన్లు పెంచుకునేలా కృషి చేయాలని కోరారు.అలాగే జిల్లాలో అర్హులైన గిరిజనులకు ఎస్ టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు చేయడం కోసం షెడ్యూలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పేరుతో అర్హులైన దళిత గిరిజన కుటుంబానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని,కానీ నేటి వరకు అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో పాటుగా అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సురేందర్ నాయక్, అభిషేక్ రాథోడ్, ఎన్ బి ఎం ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాలు పేరిట పదివేల రూపాయలు నగదు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ కాజా,మొయినుద్దీన్,అధ్యాపకులు వీరభాస్కంరావు, శ్రీనాథ్, నయీమ్ , చంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** ఖమ్మం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌లు భద్రపరిచిన గదులను,మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు.అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో వాడిన స్టాట్యూటరీ సామాగ్రి కాకుండా ఇతర సామాగ్రిని అవసరం మేరకు వాడుకోవాలని, పనికిరాని వానిని స్క్రాప్ గా తొలగించాలని అన్నారు. భద్రతా సిబ్బందికి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెపన్ బ్యారక్ ఇంకనూ కావాల్సిన సౌకర్యాల కల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిదులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి కె.ఏ. స్వామి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఎస్. పి. పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు ఇరువురికి 12,00,000/- (పన్నెండు లక్షలు) అర్థిక సహాయం




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 10:** సమగ్ర శిక్షా లో విధులు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా చెగుంట మండలం లో సిఆర్పి గా విధులు నిర్వర్తిస్తున్న మాలోత్ రమేష్ నాయక్, ఎర్ర శ్రీనివాస్ లు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో కన్ను మూశారు. ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు,వివిధ మండలాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు,అందరూ దాతలు ముందుకు వచ్చి 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు సేకరించారు).ఈ సేకరించిన ఆర్థిక సహాయన్ని రమేష్, శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద సుకన్య సమృద్ధి అకౌంట్ లో, ఫిక్స్ డిపాజిట్ అకౌంట్ లో మరియు కొంత నగదు రూపేణా, కిరాణం సరుకులు అందించారు. దానికి సంబంధించిన పత్రాలను ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ చేతుల మీదగా అందించారు. వాస్తవానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చెయ్యాలి. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేనందున ఉద్యోగులే తలా ఇన్ని డబ్బులు జమ చేసి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, జిల్లా కోఆర్డినేటర్స్ జ్యోతి సుదర్శన్ మూర్తి, చేగుంట విద్యాధికారి నీరజ, తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శేషాద్రి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కోశాధికారి బొజ్జ సంపత్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తు, మెదక్ జిల్లా సిఆర్పి అధ్యక్షులు గట్టయ్య, ఎం ఐ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా నాయకులు పులి రమేష్, సంతోష్ రెడ్డి, శంకర్, ప్రతాప్, ప్రవీణ్, బాలగౌడ్, వినోద, మహేష్, నవీన, పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ...

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**







**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**ఖమ్మం అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, అక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేత

## మడుపు భూమిరెడ్డి,రైతులు






**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**గత ప్రభుత్వ తప్పిదమో అధికారుల నిర్లక్ష్యమో మల్లన్న సాగర్ నుండి తపాస్ పల్లి రిజర్వాయర్ లింకు కాలువకు భూములు ఇచ్చిన నాలుగు గ్రామాల రైతులకు ఇప్పటివరకు డబ్బులు అందకపోవడం సోచనీయమని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమి రెడ్డి అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో ఎండిపోతున్న పంటలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఆసరాగా కాలుల ద్వారా నీరు అందించేలా చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ మను చౌదరి కి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.సిద్దిపేట జిల్లా ఉమ్మడి కొండపాక మండలంలోని మేధిని పూర్,మంగోలు లకుడారం కొనాయి పల్లి గ్రామాల మీదుగా మల్లన్నసాగర్ నుండి తపాస్ పల్లి రిజర్వాయర్ వరకు లింకు కాలువ కోసం భూసేకరణ గత ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమి రెడ్డి తెలిపారు,లింకు కాల్వ నిర్మాణ కోసం భూములు ఇచ్చిన రైతులకు నాలుగు సంవత్సరాలనుండి గడుస్తున్నా డబ్బులు అందలేదని వాపోయారు ,డబ్బులు రాక భూమి లేక నాలుగు సంవత్సరాల నుండి రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి వివరించారు. వెంటనే దీనిపై స్పందించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు,అందులో భాగంగానే ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి వరి నాట్లు వేసుకున్న రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు, తపాస్ పల్లి రిజర్వాయర్ ఫోర్ కెనాల్ కాల్వ ద్వారా మల్లన్న సాగర్ నుండి మర్పడగ శివారులలో లింకు కాలువను ఏర్పాటు చేసి మర్పడగ, బందారం,దుద్దెడ, వెలికట్ట గ్రామాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. పంటలు ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు వివరించారు,ఆయనతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి

**సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్**




**మనప్రజాప్రతినిధి//సూర్యాపేట:** సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరు మలగిరి మండలంలోని జలాల్ పురం గ్రామపంచాయతీలో నిర్వహిం చిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యా పేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగిం చుకోవాలి అదేవిధంగా యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు బానిసలు అయ్యి భవిష్యత్తును ఆగం చేసుకోకూడదు అంటూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని మాట్లాడినారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా సారా నియంత్రణ పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు.ఈర్ల సైదులు గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి.పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దాడిని ఖండిస్తూ తిరుపతి విశ్వహిందూ పరిషత్ నిరసన కార్యక్రమం

**మద్దతు పలికిన భారతీయ జనతా పార్టీ..**






**ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.:**తిరుపతి ఆర్డిఓ ఆఫీస్ నందు సోమవారం ఉదయం విశ్వహిందూ పరిషత్ తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మరియు హిందూ సంఘాలు మద్దతు పలకడంతో భారీగా హిందూ బంధువులు అక్కడికి చేరుకొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదాలు చేశారు. ఇటీవలే రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపు జరుగుతున్న సమయంలో అన్య మతస్తులు ఊరేగింపుకు నిరసనగా నినాదాలు చేస్తూ హిందువులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు మేరకు చంద్రగిరి మండలం నుండి బిజెపి ముఖ్య నాయకులు హాజరవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూదేశంలో హిందూ దేవతలను పూజించేందుకు, ఊరేగింపులు చేయుటకు హిందువులకు స్వేచ్ఛ లేకపోవడం చాలా బాధాకరమని, పైగా అడ్డుకున్న హిందువులపై అక్రమ కేసులు పెట్టడంపై తీవ్రంగా వ్యతిరేకించారు. రాయచోటి హిందూ బంధువులకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ ఇలాంటి ఘటనలు పునరావతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని పోలీసులను హెచ్చరించడం జరిగింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు బనాయించిన పోలీసు అధికారులను వెంటనే విధులను తొలగించి హిందువుల మనోభావాలను కాపాడాలని వారు తెలిపారు. లేనియెడల చలో రాయచోటి అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ రాయచోటికి చేరుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తిరుపతి ఆర్డిఓ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చంద్రగిరి భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు సుబ్రహ్మణ్యం యాదవ్, ముని గంగిరెడ్డి,వెంకట ముని,ప్రసాద్,నరేష్‌కుమార్ నాయుడు, సునీల్ కుమార్ యాదవ్, పురుషోత్తం రెడ్డి,హిందూ శేఖర్, డి.వి. రమణ, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు దీనదయాల్ నాయుడు, బజరంగీ దళ్ యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రమాదంలో గాయపడిన ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలి

**:వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయుకులు జాజిరి శ్రీనివాస్**



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 10**సత్తుపల్లి రూరల్ – ప్రమాదంలో గాయపడిన ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని వ్యకాస రాష్ట్ర నాయుకులు జాజిరి శీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధి లోని కాకర్లపల్లి గ్రామంలోని గ్రామీణ ఉపాధి హామీ కూలీల ఆటో ప్రమాదానికి గురైంది.ఆ సమయంలో కూలీ లు ఆటోలో ఉన్న 10 మందికి గాయాలు కావడంతో,సత్తుపల్లి స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందులో కొంగల పుల్లమ్మకి కాలు విరగడం జరిగింది. వారందరినీ వ్యకాస రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీనివాస్ ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా జాజిరి మాట్లాడుతూ. ప్రమాదంలో గాయపడిన కూలీలకందరకి మెరుగైన వైద్యం అందించాలి,ప్రతి రోజు హాజరు చేయాలన్నారు. ప్రభుత్వం కూలీలకు ఉచితంగా ప్రమాదభిమా కల్పించాలన్నారు. రైతులుకు ఇస్తున్నట్లుగా ఉపాధి కూలీల కు కూడా ప్రమాదభీమా ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాజిరి కోరారు.ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యు జిల్లా నాయుకులు కొలికపోగు సర్వేశ్వరావు వున్నారు.

# బీద రవిచంద్ర యాదవ్ కు శుభాకాంక్షలు

**బీద రవిచంద్ర యాదవ్ ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన.. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి....**



**ప్రజాప్రతినిధి//ఏర్పేడు:**సోమవారం ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీసీ నాయకులు నాయకులు బీద రవిచంద్ర యాదవ్ అమరావతిలో నామినేషన్ సందర్భంగా వారిని కలిసి శ్రీకాళహస్తీశ్వరుని శేష వస్త్రంతో సత్కరించి వారికి శుభాకాంక్షలు అందజేసిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తదితరులు అనంత రం రాయలసీమ నుండి బీసీ కి చెందిన బిటి నాయుడు ఎమ్మెల్సీగా ఎంపిక కావడంతో వారిని సత్కరించి శుభాకాంక్షలు అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మరియు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు తదితరులు గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మూడు ఎమ్మెల్సీలు బలహీనవర్గాల వారికి ఇచ్చి అందులో బీసీలకు రెండు స్థానాల కేటాయించడం ఎస్సీ మహిళకు ఒక స్థానాన్ని కేటాయించడం హర్షించదగ్గ పరిణామం ఇది బీసీల మరియు బలహీన వర్గాల ప్రభుత్వాన్ని నిదర్శనమే ఈఎంపిక అదేవిధంగా ఇటువంటి అవకాశాలు ఇచ్చిన చంద్ర బాబు నాయుడు లోకేష్ బాబు హృదయపూర్వక మైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ద

# మన ప్రజా ప్రతినిధి నూతన క్యాలెండర ఆవిష్కరించిన ఎస్సై సాయి ప్రశాంత్



**మనప్రజాప్రతినిధి//తిప్పర్తి మండలం:**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తిప్పర్తి ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు ప్రజా ప్రతినిధి దినపత్రిక 2025 క్యాలెండర్‌ను తిప్పర్తి పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ జర్నలిస్టులు వారధిగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వంగూరి ప్రసాద్ మాదిగ,ప్రజాప్రతిని న్యూస్ రిపోర్టర్ అంబేద్కర్ మాదిగ,శంకర్,ప్రవీణ్,శేఖర్, పాల్గొన్నారు.

# ఇస్రోకు త్వరలో రెండు కొత్త లాంచ్ ప్యాడ్లు



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:**ఇస్రో త్వరలో రెండు కొత్త లాంచ్ప్యాడను ప్రారంభించనుందని ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఏపీ లోని శ్రీహరి కోటలో, తమిళనాడు లోని కులశేఖర పట్టిణంలో వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. రెండేళ్లలోపు ఇవి అందుబాటులోకి వస్తాయన్నారు. చంద్ర యాన్-4ను 2028 లో ప్రయోగిస్తామని, చంద్రుని పై నమూనాలను సేకరించడమే దాని లక్ష్యమని పేర్కొన్నారు. ఇస్రోలో మహిళా శాస్త్రవేత్తలకు పురుషుల తో సమానంగా అవకాశాలు ఉంటాయన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక పునః ప్రారంభం



**చేబ్రోలు, మార్చి 10 (ప్రజా ప్రతినిధి) :** ఉమ్మడి కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా స్తంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక తిరిగి మరల పునః ప్రారంభమైంది. సోమవారం, చేబ్రోలులో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి రెండు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ శ్రీనివాస శర్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో అంతర్భాగంగా జిల్లా పాలన అధికారి నాగలక్ష్మి దృశ్య మాధ్యమం ద్వారా చేబ్రోలు మండల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, వ్యవసాయ,ఎనర్జీ ఎస్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.


## ఫోక్సో కేసులో ఐదేళ్ల జైలుశిక్ష

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 10:**ఫోక్సో కేసులో ఐదు సంవత్సరాలు జైలుశిక్ష 30 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. చేగుంట మండలం చిట్టోజీపల్లి గ్రామానికి చెందిన చల్మెడ సురేష్ అనే వ్యక్తి ఒక అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందున 2018 జనవరి నెలలో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు పూర్తి విచారణ తరువాత పోలీసులు సమర్పించిన ఆధారాలతో సోమవారం నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద నేరస్థునికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు 30 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## గోశాలలో గడ్డివామి దగ్ధం



**పొన్నూరు,మార్చి 10 (ప్రజాప్రతినిధి) :** గుంటూరు,జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీ సాక్షి బావన్నారాయణ స్వామి దేవస్థానానికి చెందిన గోశాలలో గడ్డివామి సోమవారం తగలబడింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.సుమారు మూడు ఎకరాల గడ్డివాము దగ్ధమైన ఘటనలో లక్ష వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని అధికారుల అంచనా ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## 28 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**మన ప్రజాప్రతినిధి//మద్దూరు మార్చి 10:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా దేవరకద్ర నుండి కర్ణాటక రాష్ట్రానికి బొలెరో వాహనంలో 28 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తుంటే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మద్దూర్ పోలీసులు బూనీడు గ్రామ శివారులో అర్ధరాత్రి నెంబర్ AP 39 TC 5034 బొలెరో వాహనాన్ని పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్, పంచనామా అనంతరం పిడిఎస్ బియ్యం షాప్ నెంబర్,4705002 తక్కి బాబా షాపుకు అప్పగించారు.ఓనర్ దుబ్బ శ్రీనివాసులు, మరియు డ్రైవర్ పరుశురాంపై, కేసు నమోదు చేశారు.మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎఫ్ రైస్ ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గాల్లో విమానం.. బాంబు బెదిరింపు.. పైలెట్ ఏం చేశాడంటే?

**రష్యా :**గాల్లో విమానం.. రష్యా పక్క దేశంలో ప్రయాణం.. అసలే ఉక్రెయిన్-రష్యా వార్. ఇలాంటి సమయంలో బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆగమేఘాలపై ఎయిర్ ఇండియా విమానం అక్కడ నుంచి వెనక్కి వచ్చేసింది. ఈ బాంబు బెదిరింపు కలకలం రేపింది.ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్లే ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ముంబయికి తిరిగి మళ్లించారు. బోయింగ్ 777 విమానం నాలుగు గంటల ప్రయాణం అనంతరం అజర్‌బైజన్ గగనతలంలో ఉన్న సమయంలో ఈ హెచ్చరిక వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పైలట్లకు సమాచారం అందించడంతో, వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు.విమానాశ్రయంలో ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. పరిశీలన అనంతరం ఇది నకిలీ హెచ్చరికగా తేలింది. మొత్తం 322 మంది ప్రయాణికులతో విమానం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిర్ధారణ అనంతరం విమానం మంగళవారం తెల్లవారుజామున తిరిగి న్యూయార్క్‌కు బయల్దేరుతుందని ఎయిరిండియా ప్రకటించింది.ఇదిలా ఉండగా, గతేడాది డిసెంబర్‌లో అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురై 38 మంది
మరణించిన ఘటన మరవక ముందే తాజా ఘటన ఆందోళన కలిగించింది. రష్యా క్షిపణి దాడి కారణంగా విమానం కూలిందన్న ఆరోపణలూ వచ్చాయి.ఇటీవల ఎయిరిండియా తరచూ వివాదాల్లో నిలుస్తోంది. విమానా శ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం అందించకపోవడంతో ఆమె నడుచుకుంటూ వెళ్లి పడిపోవడం, షికాగో-దిల్లీ విమానంలో టాయిలెట్లు పనిచేయకపోవడంతో 10 గంటల ప్రయాణం అనంతరం వెనక్కి తిరిగి వెళ్లడం వంటి సంఘటనలు విమానయాన సంస్థపై విమర్శలు తెచ్చిపెట్టాయి.

## దేవాదుల నీటితో రైతుల పంటలను కాపాడాలి

### ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎకరాకు,? 50 వెలు ఇవ్వాలి సీ పీ ఏం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో





**మనప్రజాప్రతి నిధి//చేర్యాల:**చేర్యాల మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎండిపోయిన పంటలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి వాటితో చేర్యాల మండలం మరియు పట్టణంలోనీ చెరువులు,కుంటలు నింపాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం తగు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని స్థానిక గిర్దావర్ రాజేందర్ రెడ్డి కి అందజేశారు, అనంతరం ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా వచ్చిన వెంకట్ మావో మాట్లా డుతు,రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. చేర్యాల మండలం లోని చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందనీ ఆరోపించారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండలం కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ మాట్లాడారు,ఈ ధర్నా కార్యక్ర మంలో మండల కమిటి సభ్యులు, పట్టణ నాయకులు,రాళ్ళబండి భాస్కర్, మూస్త్యాల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,10, మార్చి:**ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3,ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డీసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉగాది ఏర్పాట్లపై సమావేశం

### మార్చి 27 నుంచి 31 వరకు ఉగాది మహెూత్సవాలు నిర్వహింపబడనున్నాయి.





**శ్రీశైలం మార్చి 10 (మన ప్రజా ప్రతినిధి) :**ఐదురోజులపాటు జరుపబడనున్న ఈ మహెూత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కార్యా లయంలోని సమావేశ భవనములో కార్యనిర్వహణాధికారివారు (10.03.2025) దేవస్థానం వివిధ శాఖాధిపతులు, పర్యవేక్షకుల తో సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో కార్యనిర్వహణా ధికారివారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయవల సినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా క్షేత్రానికి విచ్చేసే భక్తులందరితో మర్యాదగా మెలగాలని, ప్రతీ భక్తుడిని ఒక అతిథిగా భావించాలని సూచించారు.ఉగాది ఉత్సవాలు మార్చి 27వ తేదీన ప్రారంభమవుతున్నప్పటికీ వారం రోజులు ముందుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందని చెబుతూ, ఈ నెల 20వ తేదీకంతా కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధి త విభాగాలను ఆదేశించారు.ఉగాది ఏర్పాట్లపై ఈ నెల 1వ తేదీన జరిగిన సన్నాహక సమావేశంలో తీసుకున్న నిర్ణయా లను అనుసరించి అన్నివిభాగాలు కూడా తగు కార్యాచ రణ ప్రణాళికలతో ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు ముఖ్యంగా ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోపం లేకుండా పరిపూర్ణంగా జరగాలని వైదిక సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఉత్సవ పూజాదికాలు అన్నీ కూడా నిర్దేశించబడిన సమాయానికి ప్రారంభించాలని వైదిక సిబ్బందికి సూచించారు.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు దాదాపు 12 లక్షల లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రసాదాల తయారీ విభాగాన్ని ఆదేశించారు.ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని, కావున కాలిబాట మార్గములో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాల న్నారు.ముఖ్యంగా కాలిబాటలో భక్తులకు మంచినీటిని అందించ డములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలలో ఏర్పాటు చేసినట్లుగానే కైలాసద్వారం వద్ద అదనపు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు.

## క్యాడర్ కి పిఠాపురం వర్మ సంచలనాత్మక పిలుపు!

**పిఠాపురం :**పిఠాపురం వర్మ ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా మారారు. ఎమ్మెల్సీ సీటు ఆయనకు తప్పకుండా ఇస్తారని అంతా అనుకుంటున్న నేపథ్యంలో భారీ షాక్ తగిలింది. మంగళగిరిలోనే గత కొన్ని రోజుల నుంచి వర్మ ఉన్నారు. ఎపుడైతే ఆయనకు సీటు రాలేదని తెలిసిందే వెంటనే వెనక్కి తిరిగి వచ్చేశారు. అయితే వర్మ రగిలిపోతున్నారని వార్తలు వచ్చాయి.కానీ ఆయనను టీడీపీ అధినాయకత్వం బుజ్జగించింది. అనేక సమీకరణల వల్లనే ఎమ్మెల్సీ సీటు ఈ సారి ఇవ్వలేకపోతున్నామని 2027లో కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో మెత్తబడిన వర్మ తన అనుచరులకు టీడీపీ క్యాడర్ కి పిలుపు ఇచ్చారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరడం విశేషం. ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు తగిన న్యాయం చేస్తారు అని కూడా వర్మ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో తన రాజకీయ ప్రయాణం 23 ఏళ్ళుగా కొనసాగుతోందని ఆయన చెప్పారు.పదవి రానంత మాత్రాన తాను బాధ పడేది లేదని అన్నారు. తనకు న్యాయం చేసేందుకు చంద్రబాబు ఎపుడూ ఆలోచిస్తారని వర్మ అన్నారు. కొన్ని సమీకరణల వల్లనే చంద్రబాబు తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేకపోవచ్చు అని వర్మ అన్నారు. ఇక తాను పిఠాపురం ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ వస్తున్నాను అని చెప్పుకున్నారు. అందువల్ల తనకు ఇదే పెద్ద పదవి అని కూడా వర్మ అనడం విశేషం.ఎన్నికల వేళ తానూ తన కుటుంబం మొత్తం పార్టీ ఆదేశాలను పాటించి పనిచేశామని వర్మ వివరించారు. ఏపీలో చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని ఆయన అన్నారు. తనకు పదవి రాలేదని క్యాడర్ దిగులు చెందవద్దని, అంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడాలని సహనంతో ముందుకు సాగాలని వర్మ కోరారు.ఇదిలా ఉంటే వర్మకు పదవి దక్కక పోవడం పట్ల చర్చ అయితే సాగుతోంది. క్యాడర్ విషయానికి వస్తే వారు పార్టీని వీడమంటున్నారు. పిఠాపురం వర్మ 2002 నుంచి తెలుగుదేశంలో ఉంటూ వచ్చారు. ఆయనకు 2014లో చంద్రబాబు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా గెలిచి మళ్ళీ టీడీపీలో చేరిపోయారు.
అలా చంద్రబాబు పట్ల వర్మ పూర్తి విశ్వాసంతో ఉంటూ



వస్తున్నారు ఆయన మాట మీదనే అయిదేళ్ల పాటు కష్టపడి నియోజకవర్గంలో టీడీపీని అన్ని విధాలుగా బలోపేతం చేసుకున్నా కూడా చివరి నిముషంలో పొత్తులలో భాగంగా జనసేనకు ఈ సీటు అప్పగించారని అంటున్నారు. అంతే కాకుండా తన పోటీగానే భావించి మరీ కూటమి విజయానికి వర్మ కృషి చేశారని అంటున్నారు.ఇక ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయ్యాయి. మొదట రెండు పదవులు గత ఏడాది ఖాళీ అయితే ఒక దానిని జనసేనకు ఇచ్చారు. మరొకటి టీడీపీ తీసుకుంది. ఇక ఈ మధ్యలో అయిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వర్మ పేరుని తీసుకోలేదు. లేటెస్ట్ గా అయిదు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయితే టీడీపీకి మూడే దక్కాయి. అందులో తొలి ప్రయార్టీ వర్మకే ఇస్తారని అనుకున్నారు. కానీ దక్కలేదు. మరో రెండేళ్ళ పాటు వర్మ నిరీక్షించాలని అంటున్నారు.అయితే ఈ లోగానే వర్మకు రాష్ట్ర స్థాయి పదవిని ఇస్తారని అంటున్నారు. టీడీపీకి బలమైన నేతగా ఉన్న వర్మను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదని అంటున్నారు. పైగా వర్మ కూడా పార్టీ పట్ల వీర విధేయుడిగా ఉంటున్నారని అంటున్నారు. మొత్తానికి వర్మ క్యడర్ కి ఇచ్చిన